తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

గురువారం
03 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :

## మరువలేని మహానేత..వై.ఎస్.ఆర్



వార్తా లోపలి పేజీలో

## అమరవరంలో చోరీ..

### నిందితుల అరెస్ట్, రిమాండ్ : పట్టణ ఎస్ఐ చలికంటి నరేష్



**హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండలంలోని అమరవరం గ్రామంలో కిరాణా షాపు యజమాని ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం అమరవరం గ్రామానికి చెందిన చేపూరి రామారావు తన భార్య సత్యవతితో కలిసి కంటి వైద్యం నిమిత్తం తేదీ 22.08.2026 న హైదరాబాద్ వెళ్లగా ఇంటికి తాళం వేసిన విషయం మిగతా 2లో



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, సెప్టెంబర్ 2( జనం సాక్షి )**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కుమార్ రెడ్డి అన్నారు.మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులు రూ.40 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## విజయం కోసం నిరంతరం శ్రమించాలి

### ○సోషల్ మీడియా ప్రభావంతో యువత ఏకాగ్రత, లక్ష్యాలను కోల్పోతున్నారు

### ○అత్యాశతోనే సైబర్ మోసాలు : జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట (జనంసాక్షి):** పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలెంల గ్రామ సమీపంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం సామాజిక అంశాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె.నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై సామాజిక భద్రత, సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, లక్ష్య సాధన, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విజయానికి మధ్య మార్గాలు ఉండవని, నిరంతర కృషి, సాధన చేస్తూ లక్ష్యంతో శ్రమిస్తే జీవితంలో మంచి విజయాలు వస్తాయని తెలిపారు.సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత ఏకాగ్రతను, మిగతా 2లో

## గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణకు బంగారు అవకాశం

- ○ ఆర్ఐటీఐ కృష్ణసాగర్‌లో ఏటీసీ కోర్సులు..
- ○ సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తులు..
- ○ అధునాతన సాంకేతిక ట్రేడ్లలో శిక్షణ..
- ○ ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యం..
- ○ ఐటీడీఏ పీవో బి.రాహుల్..



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

గ్రామీణ యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీఐ, ఏటీసీ ట్రేడ్లలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ ఆర్ఐటీఐలో నూతనంగా ప్రవేశపెట్టిన ఏటీసీ (అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్) శిక్షణకు యువత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం రాత్రి తన చాంబర్‌లో ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావుతో కలిసి ఏటీసీ అడ్మిషన్లకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు ఏటీసీ కోర్సుల్లో అధునాతన సాంకేతిక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్టిసన్, ఇండస్ట్రియల్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సీఎన్‌సీ మ్యాచింగ్ టెక్నీషియన్, స్కానర్ బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ తదితర కోర్సుల్లో ప్రత్యేక సౌకర్యాలతో శిక్షణ కల్పించనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఏటీసీ కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉన్నందున గ్రామాల ఉద్యోగులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు చొరవ తీసుకుని ఆసక్తి ఉన్న గ్రామీణ యువతను గుర్తించి కృష్ణసాగర్ ఆర్ఐటీఐలో దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఐటీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు..



**ఖమ్మం కార్పొరేషన్,సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**

స్థానిక ఖిలా ప్రాంతంలో వీధి కుక్కల స్వైర విహారం తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ , ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దైనందిన కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లల కు, పెద్దలకు, పాదచారులకు, వాహనదారులకు, ప్రాణ సంకటంగా, వీధి కుక్కల బెడద భయభ్రాంతులకు గురి చేస్తూ, వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చింది. రహదారులపై గుంపులుగా తిరుగుతూ,కాలినడకన వెళ్లే వారిని, వాహనదారులను వెంటబడి వేధిస్తున్నాయి. పిల్లలను బడికి పంపాలన్నా...రాత్రివేళ బయటికి వెళ్లాలన్నా, జనం జంకె స్థితి నెలకొంది. కుక్కల నుండి తప్పించుకునేందుకు పరుగులు తీస్తూ పలువురు ప్రమాదాలబారిన పడుతున్నారు. పరుగులు తీస్తూ,పడి గాయపడుతున్నారు. పగటిపూట ఈవిధంగా ఉంటే రాత్రి పూట వీధికుక్కల అరుపులకు,పిల్లలు , పెద్దలకు,నిద్ర భంగం కలుగజేస్తున్నాయి . వీధి కుక్కల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. వాటి కాట్లకు రేబిస్ వ్యాధి సోకే ప్రమాదం కూడా ఉన్నది. సంబంధిత శాఖ అధికారులు అత్యవసరంగా ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని, కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని, స్థానికులు కోరుతున్నారు.

# మహనీయుల విగ్రహాలను అవమానించడం సరికాదు

**సూర్యాపేట(జనంసాక్షి):**
మహనీయుల విగ్రహాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశురాములు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహానికి నల్లరంగు పూయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు.మహనీయుల ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి విగ్రహాలను అవమానించడం ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన



తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దాడులకు, అవమానకర చర్యలకు దారితీయడం మంచిది కాదని పేర్కొన్నారు.ఇటీవల బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రవిదాస్ మహారాజ్ విగ్రహాన్ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మన్మథ రెడ్డి, రుక్మారావు, పాండు రంగాచారి, దోసకాయల పణి నాయుడు, కందుల రమేష్, గుణగంటి పృథ్వి, బాలాజీ నాయక్, దరావత్ రవి, రామచందర్, జానకిరాములు, శివ, ఆఫీసర్ సెక్రెటరీ వర్మ నాయుడు, రోహిత్, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయం కోసం నిరంతరం శ్రమించాలి

లక్ష్యాలను కోల్పోతున్నారని తెలిపారు.సాంకేతిక సదుపాయం పెరిగిందని, ఇంటర్నెట్ వేగం పెరిగిందని, వీటి ద్వారా సోషల్ మీడియాకు ప్రభావితులై చెడు అలవాట్లకు గురవుతున్నారని అన్నారు.సాంకేతికతలో మంచి చెడులను గ్రహించి మంచి మార్గంలో నడవాలని సూచించారు.సైబర్ జాగృక్త కార్యక్రమం ద్వారా సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగం వల్ల బ్యాంకింగ్ వివరాలు సెల్ఫోన్ ద్వారానే నిర్వహిస్తున్నామని, దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు అత్యాశ చూపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, బహుమతులు ఉన్నాయంటూ, లోన్స్ ఉన్నాయంటూ, ఆన్లైన్ వ్యాపారం అంటూ ఆశ చూపుతూ, డ్రగ్స్ కేసులో మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ భయపెడుతూ వ్యక్తిగత వివరాలను బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి సైబర్ మోసాలకు గురి చేస్తూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు.అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత వివరాలను అడిగితే ఇవ్వకూడదని తెలిపారు.ఈ విషయాల పట్ల తల్లిదండ్రులను ఇతరులను విద్యార్థులు చైతన్యవంతం చేయాలని అన్నారు.విద్యార్థులు, మహిళల రక్షణలో పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా పటిష్టంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, కళాశాల ప్రిన్సిపాల్ ఐ.నీల, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**చందంపేట సెప్టెంబర్ 02(జనం సాక్షి)**



చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో నిర్వహించిన అంకాలమ్మ సావ, కాటమయ్య స్వామి ఉత్సవాల్లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అంకాలమ్మ తల్లికి, కాటమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రవీంద్ర కుమార్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం నిర్వహించే అంకాలమ్మ సావ కార్యక్రమాల్లో తాను పాల్గొంటున్నానని తెలిపారు. అంకాలమ్మ తల్లి ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ప్రజలంతా పండగలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని కోరుతూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, చిత్రియాల గ్రామంలో సుఖ శాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, స్థానిక సర్పంచ్ చాట్ల చిరంజీవి, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,రమావత్ మోహన్ కృష్ణ, సర్పంచ్ సత్యనారి గౌడ్,కేతావత్ శంకర్ నాయక్, రామావత్ రమేష్ నాయక్, కేతావత్ హరిలాల్,రాములు గౌడ్, పాపయ్య గౌడ్, వాజిద్ పాషా,ప్రశాంత్, పవన్,అందుగుల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**వలిగొండ, సెప్టెంబర్ 2 ( జనం సాక్షి )**



వలిగొండ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మేడి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.పవన్ కళ్యాణ్ ఆశయాలు,జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజాసేవకు అంకితం కావాలని కార్యకర్తలకు సూచించారు. పేదలు,బలహీన వర్గాలు, అవసరంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మచ్చ కిరణ్ గౌడ్, పల్లెపు మహేష్, జూపల్లి గణేష్, సాయి గణేష్, మండల నాయకులు నారీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్**

**రామన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు.బుధవారం రామన్నపేట మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ..మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 6 డి ఏ లు, పిఆర్సి ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు చేపట్టాలని, జీవో నెంబర్ 25 సవరించాలని, 317 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో టీజీఈ జె ఏ సి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరూ జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై డిమాండ్లను సాధించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కట్ట కృష్ణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఘనిరాం, కోశాధికారి కర్నె త్రివేణి ప్రసాద్, ఎఫ్ డబ్ల్యు ఎస్ మండల కన్వీనర్ మధుబాబు, సీనియర్ నాయకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

# అమరవరంలో చోరీ..

గమనించిన అదే గ్రామానికి చెందిన కందుల కరుణాకర్ తేదీ 25.08.2026 అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న ఇనుప బీరువాను గడ్డపారతో పగలగొట్టి అందులో ఉన్న మూడు బంగారు ఉంగరాలు, రూ. 15 వేల నగదు దొంగిలించాడు. అనంతరం చోరీ సొత్తును తన స్నేహితుడైన గుంజ సాయికుమార్ కు అమ్మిన విషయం తెలుసుకొని, బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి చోరీ చేసిన మూడు బంగారు ఉంగరాలను రికవరీ చేసి, నిందితులను కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభం



**అడ్డగూడూర్/సెప్టెంబర్ 02(జనం సాక్షి )**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ (అూఖ) ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భూపతి త్రివేణి -నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు నగదు జమ, నగదు ఉపసంహరణ, ఆధార్ ఆధారిత బ్యాంకింగ్, డబ్బు బదిలీ, బ్యాలెన్స్ విచారణ తదితర బ్యాంకింగ్ సేవలను గ్రామంలోనే సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సీసీలు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపితే డివిజన్ స్థాయికి అవకాశం

**మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ప్రారంభం**

**తిరుమలగిరి( సాగర్ ) సెప్టెంబర్ 02 , (జనంసాక్షి ):**
మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో ప్రతిభ, నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి డివిజన్ స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ అమృతయ్య, పీడీలు సత్యనారాయణ, రాములు, లక్ష్మీరాం, భాను, మంజుల, పద్మ, స్వర్ణరేఖ, నేతపురం హెడ్ మాస్టర్ రాజశేఖర్‌రెడ్డి, బోయగూడెం హెడ్‌మాస్టర్ బానోత్ శ్రీను, బిర్రు, కేజీబీవీ పీఈటీ, అటెండర్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రామన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రామన్నపేట 132 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో 33 కె.వి లైన్ వర్క్ చేస్తున్న కారణంగా మండలంలోని లక్మాపురం, ఇంద్రపాలనగరం సబ్ స్టేషన్ పరిధిలో గల అగ్రికల్చర్ (వ్యవసాయ) 11 కె?.వి ఫీడర్స్ కి 12.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు, రామన్నపేట పట్టణ కేంద్రంలో 12 నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి 12 గంటల నుండి గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యవసాయ మోటర్లుకు సప్లై ఉంటుందని, కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.



ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్. వారివెంట మండల సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి



## శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ-సర్వే

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 2(జనం సాక్షి)** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ-సర్వే చేపడుతోందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కైతాపురం గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వీరబాయి, చౌటుప్పల్ సర్వేయర్ మురళి, కైతాపురం గ్రామ సర్పంచ్ యెల్మ రామలింగేశ్వర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుప్రియ రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

- కాంగ్రెస్ సంక్షేమ పాలనపై బీఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అలాంటి పాలనపై బిఆర్ఎస్ నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం సంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు. 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రెండు లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమానికి 1.72 లక్షల కోట్లు ఖర్చు చేసినందుకు ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ .12167 కోట్ల బస్సు చార్జీలు ఆదా కల్పించామని, గృహ జ్యోతి పథకం కింద 53 లక్షల పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని, 43 లక్షల కుటుంబాలకు 500 కే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, మహిళా సంఘాలకు 60487 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి 1900ల కోట్ల వడ్డీ రాయితీ కల్పించామన్నారు. తొలి విడుతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందజేస్తామని తెలిపారు. గ్రేటర్ సిటీలో ఇందిరమ్మ టవర్స్, లక్షమందికి ఇందిరమ్మ ఇండ్లు కల్పించామని గుర్తు చేశారు. 72వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు మరో 7437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ కల్పించామని, 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందించడంతో పాటు 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. 2.25 లక్షల మందికి పెన్షన్లు, 22 లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.720 కోట్లతో అల్పాహారం పోషకాహారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 518180 మంది నిరుపేద రోగులకు 2527 కోట్లు సాయం అందించామని, రిటైర్డ్ ఉద్యోగులకు వంద రోజుల్లో 6000 కోట్ల బకాయిలు చెల్లించామని, 2025-26లో ఐటి ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు, 12.14 లక్షల ప్రత్యేక ఐటీ ఉద్యోగాలు కల్పించడంతో పాటు హైదరాబాదులో 355 గ్లోబల్ క్యాప్టబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు ఈ ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రశ్నించే ముందు పదేండ్ల బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏం చేశారో తెలుపాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఏది చెప్పాలనుకున్న అసెంబ్లీకి వచ్చి చెప్పాలన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహం



**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి సెప్టెంబర్ (02)** చందేపల్లి గ్రామంలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన తమ మిత్రుని కుటుంబాన్ని ఆదుకునేందుకు స్నేహితులు ముందుకు వచ్చారు. పదవ తరగతి (1999-2000) పూర్వ విద్యార్థుల సంఘం మిత్రుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్న అనంతరం వారి కుటుంబానికి 15000/రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి లోడి రవికుమార్, కోశాధికారి బండారి గోవర్ధన్ బోట్ల జ్యోతి, నగేష్ మరియు మిత్రబృందం పాలొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

- ఎం డి ఆర్ పాఠశాలలో పోలీస్ ప్రజా భరోసా
- అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి




**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలలో బుధవారం పోలీస్ ప్రజా భరోసా ద్వారా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కళాబృందం చేత ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ యు. రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాల పై, గంజాయి, మత్తు పదార్థాల పై, రోడ్డు ప్రమాదాల పై, మహిళా భద్రత పై పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలపై అవగాహన, అప్రమత్తతే ముఖ్యమని అన్నారు. ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ శాఖ "అరైవ్ అలైవ్" అనే రోడ్డు భద్రత మహా ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. సైబర్ మోసగాళ్లు సెల్ ఫోన్‌ను ఆయుధంగా చేసుకుని మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ రూపంలో సమాచారం దొంగిలించి ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని, అత్యాశకు పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతను నిర్వీర్యం చేస్తున్నాయని, గంజాయి సమాచారం ఉంటే డయల్ 112, టోల్ ఫ్రీ 1908 కు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, ఎస్సైలు



చలికంటి నరేష్, హనుమా నాయక్, కోదాడ షీ టీం ఎస్సై మల్లేశం, ఎండిఆర్ స్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎం.ఉపేందర్ రావు, ఏవో నర్సిరెడ్డి, షీ టీం సిబ్బంది, హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

## తిరుమలగిరి సాగర్ ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్లా

## ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం



**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 02 (జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్లా (జనంసాక్షి), ప్రధాన కార్యదర్శిగా జూపల్లి ప్రశాంత్ ( వార్త), కోశాధికారిగా ఇరిగి రామయ్య ( ప్రజాపక్షం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా షేక్ ఇబ్రహీం, నంది భిక్షం, ఆకనబోయిన రవిశంకర్, కటికర్ల మల్లయ్య, నర్సింగ్ వెంకటేశం, నల్లబోతు వెంకటేశ్వర్లు, మండల శ్రీనులను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని అన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గానికి పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# హుజూర్‌నగర్‌లో ఆరు గ్యారంటీల వైఫల్యాలపై బిఆర్ఎస్ ధర్నా

○420 మీటర్ల ఫ్లెక్సీ ప్రదర్శన, బాకీ కార్డుల పంపిణీతో వినూత్న నిరసన ○ 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై సమరభేరి

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనపై బిఆర్ఎస్ సమరశంఖం పూరించింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అడ్డరోడ్ సెంటర్‌లో బుధవారం ఆరు గ్యారంటీల వైఫల్యాలపై ధర్నా, బాకీ కార్డుల పంపిణీ, 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలతో హుజూర్‌నగర్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో రూపొందించిన 420 మీటర్ల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. "హామీలు ఇచ్చారు.. మరిచిపోయారు!", "ఆరు గ్యారంటీలు ఎక్కడ? 420 హామీల అమలు ఏది?" అంటూ నినాదాలు చేశారు. ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజులైనా అమలు చేయని 420 ప్రభుత్వం



కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లకొండ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి , మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుర్వల వీరయ్య, దొడ్డ నరసింహారావు, నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ ఎంపీపీ చనబోయిన సైదులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, వివిధ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి , ఇరుగు పిచ్చయ్య, మధిర సత్యనారాయణరెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబి, క్రిష్టిపాటి అంజిరెడ్డి, పచ్చిపాల ఉపేందర్, మోర్తల వెంకటరెడ్డి, ములకలపల్లి రాంబాబు, మహబూ అలీ, నగేష్ రాథోడ్, చిత్తలూరి సైదులు, పల్లె పొంగు నాగరాజు, రాపోల్ నవీన్, సర్పంచ్లు అద్దంకి సైజేశ్వరరావు, శ్రీనివాసరావు , మాజీ సర్పంచులు కొండారెడ్డి, రెక్కల శంభిరెడ్డి, కౌన్సిలర్ వేల్పుల నాగరాజు, సుజాత, చంటి, చెడపంగు వెంకటేశ్వర్లు, సామల మట్టారెడ్డి, వీరమల్ల సుందరయ్య, పరుశురాం, దుగ్గి నరసింహారావు, మల్లెపల్లి నరసింహారావు, కృష్ణవేణి , రహిమ, వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ నిరసనలు

**1000 రోజుల దగాపై బిఆర్ఎస్ కరపత్రం ఆవిష్కరణ**

**బిఆర్ఎస్ నాయకులు : పిల్లుట్ల రఘు**

**గరిడేపల్లి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, ఇప్పుడు ప్రజలే స్వచ్ఛందంగా నిరసనలు తెలుపుతున్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు అన్నారు. గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతరం కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బిఆర్ఎస్ సమరభేరి కరపత్రం ఆవిష్కరించారు. నేడు మిర్యాలగూడలో జరగబోయే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సభకు హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిల్లుట్ల రఘు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయిని పూర్తిగా అరికట్టండి

**సీఐకి కాంగ్రెస్ నాయకుల వినతి**

**గంజాయి రహిత కోదాడగా తీర్చిదిద్దుతాం: సీఐ శివశంకర్**



**కోదాడ టౌన్ సెప్టెంబర్ 02 ( జనంసాక్షి );**
కోదాడ పట్టణంలో గంజాయి విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ సీఐ శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతోందని, అక్రమ విక్రయదారులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ కోదాడను పూర్తి గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే గంజాయి రవాణాదారులను, విక్రేతలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు, నాయకులు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ షేక్ బషీర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల, సెప్టెంబరు 2 (జనంసాక్షి):
జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నేరేడుచర్లలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో జనసేన పార్టీ తొలి కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి-నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులు, అభిమానులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ. పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, అంజి, రాకేష్, శ్రీకాంత్, రవి, వెంకన్న, అర్జున్, సాయి చరణ్, నాగ చారి, మచ్చ పవన్ కళ్యాణ్, పాషా మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ నిరసనలు

○420 హామీలపై ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ ○420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన

**జనంసాక్షి, మిర్యాలగూడ:**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన



కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి. యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్, ఎండి. మగ్దూం పాషా, ఎండి. మాజీద్, ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్, కుందూరు వీరకోటి రెడ్డి, అమరావతి సైదులు యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జ్ లు, ఃఖీూ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**సెప్టెంబర్ 7న చండూర్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహణ**

**మర్రిగూడ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చింతపల్లి సీడీపీఓ సక్కుబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాకగూడెం, పడమటి తండ, యరగండ్లపల్లి, కమ్మగూడెం, గర్నిగడ్డ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 5 టీచర్ పోస్టులకు, అలాగే రాజ్‌పేట తండ, పడమటి తండ, బండకింది తండ, హజ్జా తండ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 4 హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 7న ఉదయం 9 గంటలకు చండూర్ ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిన అభ్యర్థులకు ఇప్పటికే కాల్ లెటర్లు అందజేసినట్లు చెప్పారు. అభ్యర్థులు కాల్ లెటర్‌లో పేర్కొన్న వివరాలను పరిశీలించుకుని, అందులో సూచించిన అవసరమైన ధ్రువపత్రాలను వెంట తీసుకుని నిర్ణీత సమయానికి చండూర్ ఆర్డీవో కార్యాలయానికి హాజరు కావాలని సీడీపీఓ సక్కుబాయి సూచించారు.

## బిజెపి నేతలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం: బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 02 (జనంసాక్షి ):**
ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే నిరసన తెలిపినందుకు ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం, పార్టీ కార్యాలయాలపై దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగదని బీజేపీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు కొణతం. నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేసినందుకు, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని విమర్శించారు. అదే విందంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడాన్ని కండించారు. నల్గొండలో కాంగ్రెస్ గుండాలు దాడి సమయంలో నాగం వర్షిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను దూషించడంతో పాటు, ఆయన తల్లిదండ్రులు, మేనమామపై దాడి చేసి, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. అదేవిధంగా బీజేపీ కార్యాలయం పైకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దౌర్జన్యంగా వ్యవహరించడం, గుడ్లు విసరడం వంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు పాలన అందించాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి అని, గుండాలను ప్రోత్సహించి ప్రత్యర్థులపై దాడులు చేయించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు భయ భ్రాంతులకు గురై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాడుతారని, బీజేపీ కార్యా లయాలు, నాయకులు,



కార్యకర్తలపై దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. మరొక్కసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఊరకునేది లేదని వారికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ కార్యకర్తలకు మధ్య జరిగిన ఘర్షణల్లో దౌర్జన్యానికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

○కోదాడలో ఘనంగా కాంగ్రెస్ వైఫల్యాలపై నిరసన ధర్నా - "బాకీ కార్డుల" పంపిణీ

○సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు

○మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ( జనంసాక్షి):** ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజాక్షేత్రంలో పోరాటం ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను గాలికొదిలేసిన తీరును ఎండగడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరును ప్రజలకు తెలియజేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కోదాడ నియోజకవర్గ స్థాయి ధర్నా కార్యక్రమం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. మరోవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాజధాని హైదరాబాద్‌లో భూకబ్జాలు, అవినీతి దందాలు చేస్తూ రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని మండిపడ్డారు. అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు ఏడు రోజుల పాటు నియోజకవర్గం లోని గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజా సమస్యలపై గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని తేల్చిచెప్పారు.

## చండూరును కరువు మండలంగా ప్రకటించాలి

ఎకరాకు రూ.20 వేల చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలి

తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి



**చండూరు, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన చండూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన చండూరు మండలంలోని పలు పంట పొలాలను పరిశీలించి రైతుల పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మండలవ్యాప్తంగా సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో వరి నారుమడులు, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. పత్తి పంట కీలక దశకు చేరుకున్న సమయంలో వర్షాలు లేకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో చేతికొచ్చే సమయంలో పంటలు నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికే అప్పులు చేసి వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టిన రైతులు పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కళ్లెం సురేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## కో-ఆపరేటివ్ సొసైటీ సీఈఓ పై అవినీతి ఆరోపణలు

-కో-ఆపరేటివ్ మేనేజర్ కు పాలక మండలి సభ్యుల వినతి

**మేళ్లచెరువు జనంసాక్షి**

మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. సీఈఓ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ పాలక మండలి సభ్యులు కో-ఆపరేటివ్ మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. సంఘంలో జరుగుతున్న లావాదేవీలలో, రుణాల మంజూరులో, ఎరువులు, విత్తనాల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని, సభ్యులకు తెలియకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని పాలక మండలి సభ్యులు ఆరోపించారు. సీఈఓ పై చర్యలు తీసుకొని విచారణ జరిపించాలని వినతి పత్రంలో కోరారు. సీఈఓ ను వెంటనే తొలగించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని పాలక మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

దేవాలయ ప్రాంగణంలో నూతన బోరు ఏర్పాటు

దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

బిఆర్ఎస్ నాయకులు : పిల్లుట్ల రఘు



**గరిడేపల్లి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు పూజలు నిర్వహించారు. అనంతరం నూతన మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని దేవాలయాలకు నేనున్నాను, అనే సంకల్పంతో దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపనలు, పునర్నిర్మాణ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నానని తెలియజేశారు. దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు ను ఘనంగా శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్మలచెరువు మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, సర్పంచ్ శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్, అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు మంగీపురం వినయ్ ఆచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృషి విద్యాలయంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**మేళ్లచెరువు జనంసాక్షి**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని కృషి విద్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాలికల కబడ్డీ, ఖో-ఖో వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఫాతిమా మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చుపద్మావతి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ పసుపులేటినాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి. ఖుషి విద్యాలయం ప్రిన్సిపల్ రమేష్ . సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పోటీల నిర్వహణలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపేందర్, బసవయ్య, శ్యామ్, ఉదయ్ తదితరులు కీలక పాత్ర పోషించి క్రీడలను విజవంతం చేశారు.

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన చిత్తలూరి సోమయ్య



**గరిడేపల్లి, సెప్టెంబర్ 02 (జనం సాక్షి):** బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై దాడేనని కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సోమయ్య గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండల బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కొందరు భౌతిక దాడులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను విధానాలతో ఎదుర్కోవాలే తప్ప దాడులతో కాదన్నారు. దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని లేనిచో బీజేపీ కార్యకర్తల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దాడులు చేస్తే బీజేపీ కార్యకర్తలు భయపడరని రెట్టింపు శక్తితో తిరిగి వస్తారని అన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రామినేని అశోక్, మండల ఉపాధ్యక్షుడు కుక్కడపు లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

○ అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం ○ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** హుజూర్ నగర్ లో అత్యంత వైభవంగా జరగనున్న ముత్యాలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 6, 7, 9వ తేదీలలో మూడు రోజుల పాటు జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని కుల సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జాతర ఏర్పాట్లపై సూచనలు, సలహాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అవాంతరాలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణలో జాతర నిర్వహిస్తామని తెలిపారు. డీజే సౌండ్ సిస్టమ్ నిషేధం, రాజకీయ ఫ్లెక్సీలకు నో, జాతరలో డిజె సౌండ్ సిస్టమ్ కు ఎటువంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే డీజే సిస్టమ్ ను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అలాగే గుడి ప్రాంగణంలో రాజకీయ ఫ్లెక్సీలు, జెండాలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే నేపథ్యంలో బోనాలు సమర్పించే భక్తులు త్వరగా బోనాలు సమర్పించుకోవాలని, చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. యువకులు మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో కవిత, సీఐ చరమందరాజు, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్, ఫైర్, విద్యుత్, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో గిరిజన విద్యార్థులే విజేతలు

❑ 'వారధి'తో పోటీ పరీక్షలకు పటిష్ట పునాది

❑ ఐటీడీఏ పీఓ బి. రాహుల్



**భద్రాచలం సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– గిరిజన విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి, వారి భవిష్యత్తుకు విజయ వారధిగా 'వారధి' పుస్తకం నిలుస్తుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఇంగ్లీష్, గణితం ఉపాధ్యాయులకు 'వారధి' పుస్తకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉద్దీపకం–1, 2, 3 పుస్తకాలతో ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల నైపుణ్యాలు మెరుగు పడ్డాయని, అదే స్ఫూర్తితో పాలిటెక్నిక్, గురుకుల, ఆర్మీ, పోలీస్, ఆర్ఆర్బీ తదితర పోటీ పరీక్షలకు ఉపయోగ పడేలా 'వారధి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇంగ్లీష్, రీజనింగ్, లాజికల్, అర్థమెటిక్ అంశాలతో పాటు ఓఎంఆర్ తరహా ప్రాక్టికల్ టెస్టులను ఇందులో పొందుపరిచినట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో వారానికి మూడు క్లాసులు నిర్వహించాలని హెచ్ఎంలను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సమయానికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం 'వారధి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఈఈ మధుకర్, ఏసీఎంవోలు రమేష్, రాములు, ఏటీడీవో చంద్రమోహన్, డీఈ విజయ్‌కుమార్, జీసీడీవో అలివేలు మంగతాయారు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో సీజనల్ వ్యాధుల కట్టడికి ముందస్తు చర్యలు

● ఇంటింటా అవగాహన.. వైద్య సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలి

● డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్



**భద్రాచలం సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైరల్ ఫీవర్‌తో పాటు డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి మలేరియా అధికారులు, ఎల్‌టీఎస్, ఎంటీఎస్, టెక్నికల్ అసిస్టెంట్లతో ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల కారణంగా గిరిజనులు ఆరోగ్యపరంగానే కాకుండా ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వైద్యశాఖపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, మలేరియా అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రత, దోమల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల్లో మొదటి విడతగా ఇంటీరియర్ రెసిడెన్షియల్ స్ప్రే నిర్వహించాలని, 30 రోజుల అనంతరం రెండో విడత స్ప్రేయింగ్ చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ప్రయోగశాల సేవల పనితీరు, వివిధ కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. నాణ్యమైన ప్రయోగశాల సేవలు అందించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం, ప్రామాణిక విధానాలను పాటించడం, శాఖాపరమైన సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలని ల్యాబొరేటరీ సాంకేతిక నిపుణులకు సూచించారు. ఈ సమావేశంలో ఏడీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, మలేరియా సెక్టర్ అధికారి నగేష్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్, ల్యాబ్ టెక్నికల్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై హాలియాలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి చౌరస్తా వరకు ధర్నా**



**హాలియా జనం సాక్షి, సెప్టెంబర్ 2:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి అయిన సందర్భంగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హాలియాలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ బస్టాండ్ నుండి ప్రారంభమై చౌరస్తా వరకు సాగింది. అనంతరం ప్రధాన సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేశారు.

**హామీల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా 1000 రోజుల్లో అమలు చేయలేదని ఆరోపించారు.



తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు 420 హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైబల్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , అనుబంధ సంఘాల నేతలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను పాతాళానికి తొక్కేందుకు ప్రజలు సిద్ధం

❑ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలి ❑ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్

❑ 500కు పైగా బైక్‌లతో భద్రాచలంలో గులాబీ దళం భారీ నిరసన ర్యాలీ

**భద్రాచలం సెప్టెంబరు 02 (జనంసాక్షి)** రాష్ట్రంలో తిరిగి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. బుధవారం భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మేడువాయి పెట్రోల్ బంకు నుంచి ప్రారంభమైన ర్యాలీ చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులతో అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. 500కు పైగా బైక్‌లతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా తరలివచ్చారు. అనంతరం జరిగిన సభలో రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అభిమానుల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యే ప్రస్తుతం కాంగ్రెస్ నాయకుల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులపై అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్నా ఆయన ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రాంప్రసాద్ ఆరోపించారు. మహిళలకు రూ.2,500, పింఛన్లు రూ.4 వేలకు పెంపు, రైతులకు ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం, యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్నారంటున్న అవినీతి, అక్రమాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఎమ్మెల్యే పీఏ కల్యాణ్‌పై ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వస్తున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి పాలకులు తమ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రబోధ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, దనం, ఆకోజు సునీల్, కాపుల సూరిబాబు, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పోరుబాటలో కామిరెడ్డి శ్రీలత హాజరు

❑ కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన ❑ ఆరు గ్యారంటీల అమలుకు డిమాండ్



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మణుగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోరుబాట' కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య నాయకురాలిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన భారీ ర్యాలీ, ఆందోళన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. మణుగూరు పోరుబాట కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సారపాక బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, భూక్య శ్రీను, పంగి సురేష్, తిరుపతి ఏసోబు, పాష, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దు
- అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దు : ఎస్సై విజయసింహారెడ్డి
- మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 2, జనంసాక్షి**

రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నపురెడ్డిపల్లి పోలీసులు సూచించారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయసింహారెడ్డి మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, ఓటీపీ, యూపీఐ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశకు గురై తెలియని వ్యక్తుల మాటలు నమ్మి నగదు నష్టపోవద్దని హెచ్చరించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, సీవీవీ, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ సంస్థల పేరుతో ఎవరైనా వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అడిగితే స్పందించకుండా సంబంధిత సంస్థలను నేరుగా సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని





పేర్కొన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని పోలీసులు కోరారు.

### తమ వివరాలను పరిశీలించుకోవాలి: సురభి రాజేష్

**ములకలపల్లి సెప్టెంబర్ 2 జనంసాక్షి :**

మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జహీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్ అవగాహన కలిపించడం జరిగింది. ఓటర్లకు అందిన ఎస్ ఐ ఆర్ నోటీసులో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, చిరునామా తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు. వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత బి యల్ ఏ లు, బి యల్ ఓ లను సంప్రదించి అవసరమైన పత్రాలతో సరిచేయించుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం, ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయడం వంటి అంశాల్లో యస్ ఐ అర్ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, తమకు అందిన నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కరుటూరు కృష్ణ, రత్నాకర్ రెడ్డి మండలవాసులు ఉన్నారు.

### పురుగు మందు త్రాగి యువకుడి ఆత్మహత్య

**- చికిత్స పొందుతూ మృతి.. కేసు నమోదు**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అప్పుల బాధతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సారపాకలో చోటుచేసుకుంది. బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన కొండేటి సాయి (30) ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక మనస్తాపానికి గురైన సాయి ఫిబ్రవరి 1న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తల్లి కొండేటి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి భారీ ఫర్నిచర్ వితరణ

**మణుగూరు, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**

సమాజం మనకేం ఇచ్చింది అన్నది కాదు.. సమాజానికి మనం ఏం తిరిగి ఇచ్చాం అన్నదే ముఖ్యం" అనే నానుడిని నిజం చేస్తూ, దాతలు ఫర్నిచర్ అందజేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అండగా నిలిచారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగుల కష్టాలను, వసతుల కొరతను గుర్తించి, మణుగూరు ఏరియా ఆసుపత్రికి సిద్ధార్థ నర్సింగ్ కళాశాల యాజమాన్యం రూ. 20,000 విలువైన రిఫ్రిజిరేటర్‌ను, భద్రాచలం రామకృష్ణ హాస్పిటల్ యాజమాన్యం రూ. 15,000 విలువైన ఫర్నిచర్‌ను వితరణ చేశారు. ఎంతో విలువైన అధునాతన ఫర్నిచర్‌ను ఉచితంగా వితరణ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు ఇదొక గొప్ప వరం. నిత్యం వందలాది మంది వచ్చే ఈ ఆసుపత్రిలో ఈ ఫర్నిచర్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి నిస్వార్థ దాతల సహాయం సమాజానికి ఎంతో అవసరం" సహాయ సహకారాలు అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ నేత హలావత్ మనూరియా మృతి

**హలావత్ మనూరియా పార్థివ దేహానికి నివాళులర్పించిన సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్**

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**

తిరుమలాయపాలెం మండలం లోని కాంగ్రెస్ సీనియర్ నేత హలావత్ మనూరియా అనారోగ్యంతో బుధవారం మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్, మాజీ సర్పంచ్ లు హలావత్ శ్రీనివాస్, ఎర్ర నాగుల కేశ్య, పంది అంజయ్య షేక్ జాన్ పాషా, పీక్ల, దేవేందర్ కోటయ్య,లు మనూరియా పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మనూరియా కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని తెలిపారు.

**మనసున్న మహారాజు నునావత్ సమ్మక్క అశోక్**

సోలిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మంగ్య తండ పీక్య తండా హలావత్ తండా గ్రామాల్లో నిరుపేదలు చనిపోతే అట్టి కుటుంబానికి గ్రామ సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్, తమ సొంత ఖర్చులతో చనిపోయిన ప్రతి కుటుంబానికి 2000 రూపాయలు చొప్పున నేటికీ 30 మందికి ఆర్థిక సహాయం అందించడంతో గ్రామంలోని ప్రజలందరూ వారిని ప్రశంసిస్తున్నారు.

### ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**భద్రాచలం సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :**



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను భద్రాచలం నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం లోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి పవన్ కళ్యాణ్ ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి రాంప్రసాద్, బండారు శ్రీకాంత్, పొంది వంశీ, దేగల శివ, నాచుపల్లి వెంకటేశ్వరరావు, కొండపల్లి నవీన్, వెంకటేశ్వర్లు, జూపల్లి చందు, పెంకె ఆకాష్, కొంగ అఖిల్, రాజు, చిటికెల కోమల్, సాయి సూరి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'షూ-బ్యాగ్' కానుక!

- అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రారంభమైన పంపిణీ
- వారం రోజుల్లో అన్ని పాఠశాలల విద్యార్థులకు అందజేత




**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 2, జనంసాక్షి**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న బూట్లు, స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. మండలంలోని శాంతినగర్, గుంపెన (రజబ్ అలీ నగర్), రాజపురం, కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల, వెంకటాపురం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బూట్లు, బ్యాగులను అందజేశారు.

శాంతినగర్ పాఠశాలలో పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్, మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆచన వెంకటకృష్ణ విద్యార్థులకు బూట్లు అందజేశారు. గుంపెన (రజబ్ అలీ నగర్) ప్రాథమిక పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చంద్రుగొండ ఫీల్డ్ ఆఫీసర్ రాజీవ్, ఎంఈఓ ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు భూక్యా బాబులాల్ ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. రాజపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమేష్, కస్తూరిబా బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారి శారద, వెంకటాపురం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బూట్లు, బ్యాగులను అందజేశారు.

**విద్యార్థులకు అన్ని సౌకర్యాలు**

ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం బూట్లు అందించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వారం రోజుల్లోపు బూట్లు, బ్యాగుల పంపిణీ పూర్తి చేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన బడిబాట కార్యక్రమం..

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో 212 మంది నూతన విద్యార్థులు..



**కొత్తగూడెం క్రైమ్,సెప్టెంబర్ 02 జనంసాక్షి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికున్నత పాఠశాలల మే నెల నుండి ఆగస్టు వరకు జరిగిన బడిబాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్లను పూర్తిస్థాయిలో చేర్చుకున్నారు. గత సంవత్సరం 533 మంది ఉండగా ప్రతి సంవత్సరం 10 శాతం విద్యార్థులను పెంచాలని సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహాయ సహకారాలతో 212 మంది నూతన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు.తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ,ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం అడ్మిషన్స్ క్లోజ్ చేస్తున్నట్లు హెచ్ ఎం రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ ఉపాధ్యాయులు పాటుపడుతూ మంచి బోధనలు చేస్తూ జిల్లాకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేసి విద్యార్థులను పాఠశాలలో అధికంగా చేర్చుకోవడం జరిగిందన్నారు. ఇంకా చాలామంది విద్యార్థులు అడ్మిషన్ల కోసం వస్తున్నారని కానీ రూమ్స్ సరిపోక, సిబ్బంది కొరత కారణంగా అడ్మిషన్లు క్లోజ్ చేయడం జరిగింది అన్నారు. ఒక్కో తరగతిని మూడు సెక్షన్లుగా విభజించి కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యశోద, రాధాకృష్ణ, ప్రవంతి, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వార్తలు రాయాలి

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీకి తుళ్లూరి బ్రహ్మయ్య అభినందనలు.



**అశ్వాపురం, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేస్తూ వాస్తవాలను ప్రజలకు చేరేలా పారదర్శకంగా వార్తా కథనాలు రాయాలని తుళ్లూరి బ్రహ్మయ్య సూచించారు. అశ్వాపురం మండల నవచైతన్య ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని బ్రహ్మయ్య క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వర్లు, కార్యదర్శి త్రిపురారి నెహ్రూలను బ్రహ్మయ్య అభినందించి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రెస్ క్లబ్‌కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, గౌరవ సలహాదారు తునికేసి సురేందర్ రెడ్డి, కోశాధికారి ఎస్కే ఖదీర్, ఉపాధ్యక్షులు కత్తెరం వెంకటరమణారెడ్డి, పగడాల వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి గరికపాటి అంజన్ రావు, మండల విజయ్ కుమార్, కానూరి రాంబాబు, అలవాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు అన్నారు. బుదవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికల అండర్ 14 మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మండల స్థాయిలో జరిగే క్రీడల్లో రాణించి, డివిజన్,జిల్లా ,రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు బట్టు మధు, ఎస్ ఎఫ్ జి సెక్రెటరీ, దాసరి ఏసుపాదం, వివిధ పాఠశాల పిడిలు, యాదగిరి, అశోక్, శ్రీనివాస్,భాస్కర్, విజయ్, ప్రియదర్శిని,అనుష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6లోగా తుమ్మలచెరువుకు నీళ్లు విడుదల చేయాలి

## లేకుంటే 7 నుంచి ఆమరణ నిరాహార దీక్ష: బీఆర్ఎస్ అల్టిమేటం



**అశ్వాపురం, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా తుమ్మలచెరువుకు సెప్టెంబర్ 6లోగా గోదావరి జలాలను విడుదల చేయాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 7 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అశ్వాపురం మండల బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుమ్మలచెరువుకు నీటి విడుదలపై ప్రభుత్వం ఇప్పటికే పలు గడువులు ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. నీటి విడుదలపై ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ పనులతో పాటు రైట్ కెనాల్ పనులను కూడా వెంటనే ప్రారంభించి అశ్వాపురం మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల పర్యటనలకే మారెళ్లపాడు పరిమితమైందని, రైతులకు మాత్రం సాగునీరు అందడం లేదని విమర్శించారు. "పర్యటనలు వద్దు.. పనులు కావాలి" అని అన్నారు. సెప్టెంబర్ 6లోగా నీటి విడుదలపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే సెప్టెంబర్ 7 నుంచి ఆమరణ నిరాహార దీక్షతో పాటు రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గోదావరి జలాల తరలింపుపై ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు భాగవతపు సతీష్, ఉపసర్పంచులు దేవనబోయిన మహేష్, గాడిద మహేష్, గుంపెన శ్రీను, కదారి వేణు, బొల్లిన నాగరాజు, మాణిక గణేష్, ఇసంపల్లి పున్నారావు, మంగళగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

## ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి )** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమేన్స్ డిగ్రీ కాలేజ్ లో సైబర్ జాగ్రత్త దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓ.ఎల్.ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ దదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు దయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగు తున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్పి బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రతి రోజూ కేటుగాళ్లు కొత్తపుంతలు తొక్కుతూ అమాయకుల నుంచి వేలు, లక్షలు, కోట్లు కాజేస్తున్నారు. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల్లో డిజిటల్ అరెస్ట్ మోసాలు పెరిగిపోయాయని, ఈ డిజిటల్ అరెస్టు అనేది కూడా ఒక రకమైన సైబర్ మోసమని, ఇందులో కేటుగాళ్లు.. ప్రభుత్వ అధికారుల మాదిరిగా నటిస్తూ బురిడీ కొట్టిస్తారన్నారు. బాధితులను భయాందోళనలకు గురి చేసి అందినకాడికి దోచుకుని ఉడాయిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు మోహన్ బాబు, కరుణాకర్, బాలకృష్ణ, ఉస్మాన్ షరీఫ్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్ సెప్టెంబర్ 02 ( జనంసాక్షి )** జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బుధవారం నాడు కోదాడ నియోజకవర్గంలో పసుపులేటి రామారావు నాయకత్వంలో పూజా కార్యక్రమం,కేక్ కటింగ్ మరియు 500 మందికి పైగా అన్నదానం కార్యక్రమను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పసుపులేటి మనోజ్ కుమార్ (మాజీ నల్గొండ స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్), రాయల సతీష్,అంజి,శ్రీను,సతీష్,బుస్సా మహేష్, చారి, ఉపేందర్,వేణు, నరేష్,కిషోర్,సురేష్,సందీప్, పి.గోపి, వంశీ, కార్తీక్, బాబా,పాషా,కృష్ణ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం - జహిరుద్దీన్

**○ 1000 రోజులలో ఎంతో అభివృద్ధి చేశాం ○ ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**ములకలపల్లి సెప్టెంబర్ 2 జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్రం లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ తెలిపారు. బుధవారం జిల్లా నాయకులు బత్తుల అంజి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రతి ఇంటికి 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ పథకం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రైతుబంధు చెల్లింపులు, రైతు భీమా, అఅ రోడ్లు?ఐ రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల భవనాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, చెరువులకు మరమ్మతులు, కల్వర్టుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ , మహిళా శక్తి భవన నిర్మాణాలు, సోలార్ లైట్లు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఉచిత పింఛన్లు, అఒఖీఈ, ఒూఅ చెక్కుల పంపిణీ, కళ్యాణలక్ష్మి?షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ములకలపల్లి మండలంలో ప్రతి గ్రామానికి ఇంకా ఎన్నో అభివృద్ధి ఫలాలు అందేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరిన్ని అభివృద్ధి పనులు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుటూరి కృష్ణ, గాడి తిరుపతి రెడ్డి, పాలకుర్తి సుమిత్, బండారి కృష్ణ, సురభి రాజేష్, దేవల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారి ప్రాణాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జారే

**○ ఎల్ఓసీ ద్వారా రూ.5 లక్షల సాయం..**

**○ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**చంద్రుగొండ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** గుండెకు రంధ్రం పడటంతో చిన్ననాటి నుంచి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దేరంగుల ఝాన్సీ రాణి కుమారుడికి అండగా నిలిచి వైద్య చికిత్సకు సహకరించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స పూర్తిచేసుకుని ఇంటికి చేరుకున్న బాలుడిని చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు, చంద్రుగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలుడి గుండె సమస్య గురించి తుమ్మలపల్లి సురేష్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి శస్త్రచికిత్స కోసం తనవంతు సహాయంగా ఎల్ఓసీ ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయించారు. అలాగే చికిత్సకు సంబంధించిన ఖర్చుల కోసం తుమ్మలపల్లి సురేష్ వ్యక్తిగతంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పలువురు అందించిన సహాయ సహకారాలతో కుమారుడికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండటంతో తల్లి దేరంగుల ఝాన్సీ రాణి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచి, వైద్య సహాయం అందించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. బాలుడి ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, కిరణ్ రెడ్డి, బడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఊకే శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**● అంతకుడికి ఉరిశిక్ష వేయాలి ● న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బానోతు ఊక్లా**



**టేకులపల్లి,సెప్టెంబర్ 2(జనంసాక్షి):** అత్యంత కిరాతకంగా హత్య చేసి రేప్ చేసిన కమాంధుడికి ఉరిశిక్షే సరైన శిక్షని, హంతకుడ్ని కోర్టులో హాజరు పరిచి ఉరిశిక్ష వేయాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి భానుతుల అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటు గూడెం గ్రామ ఆదివాసి గిరిజన నర్సింగ్ విద్యార్థిని అయినటువంటి ఊకే శిరీషను హేమేశ్వరం నియోజ కవర్గ తూక గూడా ప్రాంత ప్రేమ్ మల్టీ సూపర్ స్పెష లిస్ట్ హాస్పిటల్ లో విధులు నిర్వహించి తన యొక్క గదిలో అనుమాన స్పందన అతికిరకంగా మానభం గం చేసి హత్య చేసినటువంటి కామాంధుడిని కోర్టులో హాజరు పరిచి విచారించి ఉరిశిక్ష వేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు మహిళలు దూరప్రాం తాలకు పోయి చదువు కొరకు ఉపాధి కొరకు వెళ్తున్న క్రమంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేకుండా వ్యవహరించడం సరైంది కాదన్నారు. మహిళ లపై ఎన్నో అఘాయి త్యాలు జరుగుతున్నప్ప టికీ ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూర మన్నారు. మహిళలకు రక్షణ లేకపోగా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామాల్లో మద్యం వ్యాపారం, గంజాయి, డ్రగ్స్ అరికట్టడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందన్నారు. ఊకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ప్రభుత్వం ఉద్యోగం,వ్యవసాయ భూమి అందించాల ని ఆయన డిమాండ్ చేశారు.

# జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం చేయండి

**○ చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి..**

**○ ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు వారధి వర్క్ బుక్ లోని ప్రతి అంశం తెలిసి ఉండేలా ఉపాధ్యాయుల కృషి చేయాలి..**

**○ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్..**

**కొత్తగూడెం క్రైమ్, జనంసాక్షి సెప్టెంబర్ 02 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్/ ఏ యు పి ఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రైమరీ పిల్లలకు వారధి వర్క్ బుక్ లోని ప్రతి అంశం ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు పాల్వంచ మండలంలోని ఉలవనూరు ఏయుపిఎస్ మరియు జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియల లోని అంశాలు, గుణకారాలు, బాగాహారాలు పిల్లలు అడిగిన వెంటనే చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు ప్రవేశపెట్టడంతో జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఉద్దీపకం వర్క్ బుక్ -3లో పిల్లలు సులభంగా అర్థం చేసుకొని వర్క్ బుక్ రాసే విధంగా ఎక్కువ శాతం కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన జనరల్ అంశాలు చేర్చడం జరిగిందని, మహనీయుల జీవిత చరిత్ర, వ్యాసాలు, టెక్నికల్ కు సంబంధించిన కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్ రోబోటిక్స్, ఇండియాకు సంబంధించిన కల్చర్, రైతులు పంటలు పండించే విధానం, అధికారుల యొక్క పేర్లు తెలిసే విధంగా చాప్టర్ తో పాటు ఓఎంఆర్ సీట్ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వారికి బోధించుకుంటూనే ఓఎంఆర్ షీట్ పిల్లలు స్వతగా రాసేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నది లేనిది పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం నాణ్యతగా ఉండే ఆహారం పిల్లలకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం నడుస్తున్నందున పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని ఏఎన్ఎం 24 గంటలు ఉండి పిల్లల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్,ఎస్ సి ఆర్ పి హరిలాల్, పీజీ హెచ్ఎం విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ వజ్జా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్



**చండ్రుగొండ, అక్టోబర్ 2 (జనం సాక్షి):**
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో జరిగిన గిరిజన విద్యార్థి సంఘం జాతీయ, రాష్ట్ర నూతన కమిటీల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గిరిజన విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, మెరుగైన భోజనం, వసతి సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటాలు చేస్తామన్నారు. గిరిజనులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు, ధర్నాలు చేపడతామని బాలాజీ నాయక్ స్పష్టం చేశారు. తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘం జాతీయ వ్యవస్థాపకులు డా. ధారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ బంజారా, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్‌తో పాటు జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్థిక సాయం అందజేత

**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (02) జనంసాక్షి:**
కోరటికల్ గ్రామం (ఇప్పుళ్ళ) గ్రామంలో కన్నెబోయిన సాయి మల్లమ్మ మరణించారు. వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున పూలమాల వేసి నివాళులు అర్పించి. అనంతరం మృతురాలి కుటుంబాలను పరామర్శించి బీర్ల ఫౌండేషన్ తరపున మన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొరటికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వనమాల కృష్ణ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి తండా శ్రీశైలం గౌడ్ కందటి దశరథ రెడ్డి వార్డ్ మెంబర్ రాగటి యాదగిరి గౌడ్ జక్కరాజ్యలక్ష్మి రాఘవరెడ్డి బొడిగ వెంకటయ్య శ్రీరాములు ఋషి దేవస్థాన కమిటీ చైర్మన్ మురారి శెట్టి సురేష్ గుప్తా కట్టెకోల రమేష్ పెద్ది లక్ష్మయ్య చిర బోయిన స్వామి నాగుల ఆంజనేయులు నాగుల నరేష్ నోముల రాంరెడ్డి మామిడి రాజిరెడ్డి ఎర్రకల మల్లేష్ మామిడి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కేసులు ఎత్తివేయాలి

## అశ్వాపురంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**అశ్వాపురం, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు నమోదు చేయించడాన్ని నిరసిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలు, చట్టపరమైన ప్రక్రియలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు ఆరోపించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యంతో అధిక విద్యుత్పత్తి సాధించాలి - బిచ్చన్న

## విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి





**మణుగూరు సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
సాంకేతిక నైపుణ్యంతో అధిక విద్యుత్పత్తి పెంచేలా ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని అన్నారు. సంస్థ భవిష్యత్తుతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. బిటిపిఎస్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కోల్, డస్ట్ అలవెన్స్ లను మంజూరు చేశామని తెలిపారు. బిటిపిఎస్ రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్ మాట్లాడుతూ... కర్మాగారంలోని హౌస్ కీపర్లు, ఆఫీస్ సబార్డినేట్ లను జేపీఏ లుగా కన్వర్షన్ చేసే ప్రక్రియను ప్రారంభించినందుకు బిచ్చన్నకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీటీపీఎస్ లో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బిచ్చన్న ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బిటిపిఎస్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజ మనోహర్, ముత్యాలరావు, ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, వీరబాబు, రత్నాకర్, పుల్లారావు ఆనందరావు, సత్యనారాయణ, ఎం. రవికుమార్, రమణ, పెనుగొండ రమేష్, మహిళా నాయకురాలు సునీత, రమణ, ఆఫీస్ సబర్డినేట్లు సలీం, రాము, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# కారులో 40.5 కిలోల గంజాయి పట్టివేత

## భార్యాభర్తల అరెస్ట్.. రూ.20 లక్షల విలువైన గంజాయి స్వాధీనం




**అశ్వాపురం, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
అక్రమంగా కారులో తరలిస్తున్న సుమారు 40 కిలోల 560 గ్రాముల గంజాయిని అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో భార్యాభర్తలు అరబిందో బిశ్వాస్ (33), సుప్రియ బిశ్వాస్ (26)ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశాలోని కలిమెల నుంచి భద్రాచలం, మణుగూరు, ఏటూరు నాగారం మీదుగా షిర్డీకి గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో అశ్వాపురం ఎస్ఐ రాజేష్ సిబ్బందితో కలిసి గొల్లగూడెం శివారులోని సీతారాం కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఏపీ 30 ఇ 0342 నంబర్ గల టాటా నెక్సాన్ కారును తనిఖీ చేయగా డిక్కీలో గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. విచారణలో ఒడిశాలోని సాలబాగ్ గ్రామానికి చెందిన ఇద్దరి వద్ద గంజాయి తీసుకుని షిర్డీలోని ఓ వ్యక్తికి సరఫరా చేసేందుకు వెళ్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం, గంజాయి సరఫరా నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్ లో ఘనంగా వృక్షా బంధన్ కార్యక్రమం

## మొక్కలు నాటిన విద్యార్థులు



**పెనుబల్లి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్లో బుధవారం ఘనంగా వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎకోక్లబ్ ఆధ్వర్యంలో చెట్టుతో సహచర్యం మొక్కతో రక్షాబంధనం అనే కొత్తగా ఆలోచనతో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు కందుల రవి, నాగేంద్ర, తోరణీవినోద పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ విమలా గ్లోరీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# మరువలేని మహానేత.. వై.ఎస్.ఆర్

## మంత్రి పొంగులేటి క్యాప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి..

### ఆఫీస్ లో, పలుచోట్ల ఘన నివాళులు, సేవా కార్యక్రమాల నిర్వహణ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటారని, మరువలేని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఆ మహానేత వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి.. ఘన నివాళులు అర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి.. తుంబూరు దయాకర్ రెడ్డి నివాళులర్పించి, అన్నదానం చేశారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం లో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి తుంబూరు దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమా ల్లో మంత్రి పొంగలేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..: పేదలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆ మహానేత ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యడ్లపల్లి సంతోష్, కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లా రెడ్డి,పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు ఏనుగు స్వరూప, బానోత్ నాగేంద్ర ప్రసాద్, బానోత్ దివ్య, బుర్రా మహేష్,నాయకులు భానోత్ సునీల్, హరినాథ్, భూక్యా లాల్ సింగ్, సర్పంచ్ పాపా నాయక్, బత్తిని మహేష్, లింగా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు వైయస్సార్ అని పినపాక శాసనసభ్యులు అన్నారు. బుధవారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం పెనుబల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లిలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

రామచంద్రాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ పూల మాలలతో సత్కరించడం జరిగింది.



### ఘనంగా దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** చంద్రుగొండ మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, చంద్రుగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, కోడుమూరు దయాకర్, సారెపల్లి శేఖర్, రుక్మిణి, గుగులోతు బాబు, బొర్రా సురేష్, కేశబోయిన నరసింహారావు, కిరణ్ రెడ్డి, బడుగు కృష్ణవేణి, లక్ష్మణ్, బుంగ శ్రీను, మల్లం కృష్ణయ్య, ఇమ్రాన్ వసీం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్ లో బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.







ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, జననేత పీడిత ప్రజల ఆశాజ్యోతి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ, వర్ధంతి వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మండల కేంద్రంలోని మర్కోడు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు అర్పించారు. **ఆళ్లపల్లి (జనంసాక్షి)**



ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిర స్మరణీయమని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో ఆయనకు ఘన నివాళులర్పించారు.

జనంసాక్షి, మిర్యాలగూడ :





జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహానేత వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సూర్యాపేట జనంసాక్షి



బడుగు, బలహీన వర్గాలు, రైతులు, పేదల ఆశాజ్యోతి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

మోటకొండూరు, జనం సాక్షి

# మరువలేని మహానేత.. వై.ఎస్.ఆర్

రామన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లా వద్ద వైయస్సార్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జమీరుద్దీన్ మాట్లాడుతూ.. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్, కొమ్ము శేఖర్, మోటే మహేష్, నకిరేకంటి సుదర్శన్, మహమ్మద్ రిజ్వాన్ మీర్జా ఈ నాయ తుల్లా బేగ్ మొహమ్మద్ కరీం, గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య, మొహమ్మద్ మున్నన్, భైరబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు టిటిడి లోకల్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యుడు వడ్లోజు వెంకటేష్. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట లో అన్నదాన కార్యక్రమం చేసి పేదలకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను, అమలు చేసిన సంక్షేమ పథకాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కీతవారిగూడెంలో ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాంద్ మియా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.



నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా బుధవారం నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలోని 40 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.



వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి, పేదలు, రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత వైయస్సార్ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
సూర్యాపేట జనంసాక్షి

## హుజూర్‌నగర్‌లో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**-పేదల పక్షపాతి, మహానేత ఆశయాలను కొనసాగిస్తాం**

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లి రవి**

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా, రైతు బాంధవుడిగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఆయన నాయకత్వాన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



